క్లుప్తంగా

పాఠశాలకు రూ.65 వేల విరాళం



హైస్కూల్ హెచ్‌ఎం కాంతంకు చెక్కు అందజేస్తున్న దాత గోపిశెట్టి ఆదినారాయణ

అక్కిరెడ్డిపాలెం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ అవసరాలకు రూ.65 వేలను విరాళంగా అందజేశారు. 69వ వార్డు నాతయ్యపాలెం గ్రామస్తుడు, వ్యాపారవేత్త గోపిశెట్టి ఆదినారాయణ, కుమార్తె సంద్రాన నిహారిక, సంద్రాన గణేష్ దంపతులు గురువారం స్కూల్ హెచ్‌ఎం ఎం.ఎల్.ఎస్.కాంతంకు చెక్కును అందజేశారు. పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్‌కు కావాల్సిన అల్మరాలు, ర్యాక్‌లు, స్పోర్ట్స్ డ్రెస్సులు అవసరార్థం ఈ విరాళం అందజేసినట్లు దాతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ప్రతినిధులు సంద్రాన నూకరాజు, బొడ్డు రమణ, వాసవీ మహిళా మండలి కో ఆర్డినేటర్ ఎల్.దివ్య, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి వితరణ



సోంబాబు భార్యకు నిత్యావసర సరకులు అందిస్తున్న బట్టు పైడిరెడ్డి

పెదగంట్యాడ: కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవాలని వైఎస్సార్‌సీపీ నాయకుడు బట్టు పైడిరెడ్డి అన్నారు. 77వ వార్డు పాలవలసకు చెందిన చుక్క సోంబాబు అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో అతడి కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో మృతుడి కుటుంబ సభ్యులను గురువారం బట్టు పైడిరెడ్డి పరామర్శించారు. అధైర్య పడవద్దని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరకులను మృతుడి భార్యకు అందజేశారు. కార్యక్రమంలో బట్టు అప్పలరెడ్డి, ఎంపీ రెడ్డి, సావాడ అప్పలరెడ్డి, తాతారావు, వి.అప్పలరెడ్డి, సతీష్, నాగిరెడ్డి, ఆనంద్ పాల్గొన్నారు.

'బుంగమూతి పిల్ల' జానపద గీతం ఆడియో విడుదల



ఆడియో విడుదల చేస్తున్న సత్తిపండు తదితరులు

గాజువాక: రచయిత, దర్శకుడు నాని నాయుడు సారథ్యంలో రూపొందిన బుంగమూతి పిల్ల జానపద గీతం ఆడియో ఫంక్షన్‌ను గాజువాకలో గురువారం ఘనంగా నిర్వహించారు. జీఆర్కే మ్యూజిక్ సంస్థ అధినేత గేదెల ఈశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జబర్దస్త్ నటుడు సత్తిపండు, జూనియర్ నాగార్జున, జూనియర్ పవన్ కల్యాణ్‌తో కలిసి ఆడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా సత్తిపండు మాట్లాడుతూ జీఆర్కే మ్యూజిక్ సంస్థ కళాకారులను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. అనంతరం బుంగమూతి పిల్ల గీతాన్ని ఈశ్వరరావుతో కలిసి గాయని జగదీశ్వరి ఆలపించారు. రచయిత నాని వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

యోధుల త్యాగాలను స్మరించుకుందాం



విద్యార్థులను సత్కరిస్తున్న రిటైర్డ్ జిల్లా జడ్జి దుప్పల ధర్మారావు

అగనంపూడి: స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో విద్యార్థులు నడవాలని జిల్లా రిటైర్డ్ జడ్జి దుప్పల ధర్మారావు పిలుపునిచ్చారు. 87వ వార్డు కూర్మన్నపాలెం శ్రీరామకృష్ణ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సత్కరించారు. కార్పొరేటర్ బొండా జగన్, పాఠశాల డైరెక్టర్ పొన్నాడ వాసుదేవరావు, ప్రిన్సిపాల్ పొన్నాడ లలితకుమారి పాల్గొన్నారు.

టెన్త్ టాపర్లకు నగదు ప్రోత్సాహకాలు



విద్యార్థులకు నగదు పారితోషికం అందిస్తున్న దాత రామజోగి

అగనంపూడి: లంకెలపాలెం హైస్కూల్‌లో గురువారం స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు మువ్వెన్నల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టెన్త్, క్రీడల్లో రాణించిన విద్యార్థులకు మాజీ సర్పంచ్ కర్రి రామజోగి నాయుడు, ఇతర దాతలు కలిపి లక్ష రూపాయల వరకు నగదు ప్రోత్సాహకాలు అందించారు.

మురిసిన మువ్వన్నెల జెండా

వేడుకగా స్వాతంత్ర్య దినోత్సవం



స్టీల్‌ప్లాంట్ డీఏవీ పాఠశాలలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన



పెదగంట్యాడలో జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి



కణితి కూడలిలో గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న తిప్పల నాగిరెడ్డి



స్టీల్‌ప్లాంట్ ఈడీ బిల్డింగ్ వద్ద వేడుకల్లో సీజీఎం, విభాగాధిపతులు



పెదగంట్యాడలో మిఠాయిలు పంచుతున్న తహసీల్దార్ ఎల్.రామారావు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న చెల్లుబోయిన నాయుడు తదితరులు



66వ వార్డు వాసవీ క్లబ్‌లో వేడుకల్లో కార్పొరేటర్ ఇమ్రాన్



రాఘవేంద్ర స్కూల్‌లో వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు



గాంధీపార్కులో మహాత్మునికి నివాళులర్పిస్తున్న మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్ శ్రీనివాసరావు



జోనల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న జెడ్సీ సన్యాసినాయుడు



72వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా వందనం చేస్తున్న సిరట్ల శ్రీనివాస్



స్టీల్‌ప్లాంట్ కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థుల ప్రదర్శన



నడుపూరు హైస్కూల్ విద్యార్థుల విన్యాసాలు



తహసీల్దార్ కార్యాలయంలో జెండా వందనం



70వ వార్డు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జెండా ఆవిష్కరిస్తున్న ఉరుకూటి అప్పారావు

గాజువాక: స్వాతంత్ర్య దినోత్సవాన్ని గాజువాక పారిశ్రామిక ప్రాంతంలో గురువారం ఘనంగా నిర్వహించారు. జెండా పండగ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలతోపాటు అనేకచోట్ల జాతీయ జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. గాజువాక జోనల్ కార్యాలయంలో జెడ్సీ బి.సన్యాసినాయుడు జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకుముందు గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ప్రజారోగ్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, డీఈ ఎం.ఆర్.ఎస్.అప్పారావు పాల్గొన్నారు. గాజువాక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ కొన్న త్రినాథరావు జెండా ఆవిష్కరించారు.

• 66వ వార్డులో కార్పొరేటర్ ఇమ్రాన్ జెండా ఆవిష్కరించారు. పెదిరెడ్ల ఈశ్వరరావు, పేరం రామకృష్ణారెడ్డి, కరణం వేణుగోపాలరావు, షౌకత్ అలీ, షఫీ,



దువ్వాడ వీఎస్ఈజెడ్ పరిపాలన భవనం వద్ద పతాకావిష్కరణ చేస్తున్న డీసీ శ్రీనివాస్



దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో జెండా ఆవిష్కరిస్తున్న రెక్టార్, ప్రిన్సిపాల్

ఖాజా, దుబాయ్ బాషా, కుప్పిలి సత్యనారాయణ, అలియా నురాని, ఉమాదేవి పాల్గొన్నారు.

• వైఎస్సార్‌సీపీ 72వ వార్డు కార్యాలయంలో వార్డు ఇన్‌చార్జి సిరట్ల శ్రీనివాస్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. రాజాన వెంకటరావు, రమణారెడ్డి, మధుసూదనరెడ్డి, రామిరెడ్డి, సత్యనారాయణ, మురళి, జానకమ్మ, పూడి శాంతి, ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

• 70వ వార్డులో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఉరుకూటి అప్పారావు, కార్పొరేటర్ ఉరుకూటి చందు మూడు రంగుల జెండా ఆవిష్కరించారు. పాలఘాట్ కృష్ణ, నీలకంఠం, చట్టి అప్పలరాజు, చట్టి అప్పలనాయుడు, పీతల శ్రీను, పల్లా కుమార్, చందక గోపి, దాలిబోయిన సురేష్ పాల్గొన్నారు.

• గాజువాక శాఖా గ్రంథాలయంలో జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షుడు తుంపాల శ్రీరామ్మూర్తి జెండా ఆవిష్కరించారు. గాజువాక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు శ్యామలాదేవి, గ్రంథాలయాధికారి బి.చంద్రకళ పాల్గొన్నారు.

• గాజువాక సెలెస్ట్ గేటెడ్ కమ్యూనిటీలో, ఎంవీఆర్ డిగ్రీ, పీజీ కళాశాలలో, చైతన్య మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో, రాఘవేంద్ర స్కూల్‌లో, భాస్కర్ విద్యానికేతన్‌లో, ఓక్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో వేడుకలు నిర్వహించారు.

• గాజువాక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు జెండా ఆవిష్కరించారు. ప్రధానోపాధ్యాయురాలు విజయ ప్రశాంతి, స్కూల్ కమిటీ చైర్మన్ ఎం.నూకరత్నం పాల్గొన్నారు.

వాడవాడలా వేడుకలు

అక్కిరెడ్డిపాలెం: ఆటోనగర్ వాసీవాలో అధ్యక్షుడు పాండురంగ ప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యదర్శి రాంప్రసాద్, కోశాధికారి పర్చురి ప్రభాకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

• ఆటోనగర్ ఐలా కార్యాలయం వద్ద ఐలా చైర్మన్ కె.సత్యనారాయణరెడ్డి జెండా ఆవిష్కరించి మాట్లాడారు. ఇప్పటికే రూ.6 కోట్లతో పలు బ్లాకుల్లో నూతన రోడ్ల నిర్మాణాలు చేపట్టామన్నారు. ఐలా కమిషనర్ జయచంద్రకు మెరిట్ ఎంప్లాయి అవార్డు రావడంపై



ఉక్కు దీక్షా శిబిరంలో పతాకావిష్కరణలో పాల్గొన్న కార్మిక సంఘాల నేతలు

పారిశ్రామిక వేత్తలు అభినందనలు తెలిపారు. ఐలా వైస్ చైర్మన్ కొల్లి ఈశ్వరరావు, చీకటి సత్యనారాయణ, పద్మావతి పాల్గొన్నారు.

• ఆటోనగర్ ఎంఎస్ఎంఈ కార్యాలయంలో ఏడీలు బి.ప్రభాకర్ కుమార్, చంద్రమౌళి, శ్రీను, సిబ్బంది అప్పికొండ వినోద్, హీరో వర్మ, సుబ్బారావు, కుమార్ తదితరులు జెండా వందనం చేశారు.

• అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో హెచ్‌ఎం ఎం.ఎల్.ఎస్.కాంతం జెండా ఆవిష్కరించారు. మింది జెడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం పి.వి.ఎస్.ఎస్.ఎస్.ఆంజనేయ జెండా ఆవిష్కరించారు. అక్కిరెడ్డిపాలెం, మింది, గుడివాడ అప్పన్నకాలనీ, 69వ వార్డు పరిధిలోని నాతయ్యపాలెం, తుంగ్లాం, చుక్కవానిపాలెం, హరిజనజగ్గయ్యపాలెం ఎంపీపీ స్కూళ్లలో హెచ్‌ఎంలు జెండా ఎగురవేశారు.

• విశాఖ డెయిరీ, మింది విద్యుత్ సబ్‌స్టేషన్, బీహెచ్‌పీవీ ఎస్‌బీఐ, డెయిరీ స్కూళ్లలో జెండాలను ఎగరేశారు. షీలానగర్ ఎస్టీబీఎల్‌లో సీఎండీ గుత్తికొండ బాలాజీ, తుంగ్లాం ఎంపీపీ స్కూల్‌లో కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి, మిందిలో కార్పొరేటర్ గుడివాడ అనూష, లతీష్ జెండా ఆవిష్కరించారు.

• వైఎస్సార్‌సీపీ 69వ వార్డు అధ్యక్షుడు బోగాది సన్యాసిరావు తుంగ్లాంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద జెండా ఎగురవేశారు.

ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్ ఈడీ (వర్క్స్) బిల్డింగ్ ముందు సీజీఎం (వర్క్స్) ఇన్‌చార్జి ఎ.కె.సోఫ్తీ జెండా ఎగురవేశారు. సీజీఎం మొహంతితోపాటు జీఎంలు, విభాగాధిపతులు పాల్గొన్నారు. ఉక్కునగరం డీఏవీ పాఠశాలలో స్టీల్‌ప్లాంట్ హెచ్‌ఆర్ జీఎం ఎం.మధుసూదనరావు జెండా ఎగురవేశారు. సెక్టార్ – 11లోని సృష్టి వరల్డ్ పాఠశాలలో స్టీల్‌ప్లాంట్ సీజీఎం యు.శ్రీధర్ జెండా ఎగరువేశారు. ఉక్కునగరం కేంద్రీయ విద్యాలయంలో చైర్మన్, స్టీల్‌ప్లాంట్ జీఎం కె.సాహు, డీజీఎం ఉమ జెండా ఎగురవేశారు. ప్రిన్సిపాల్ వంశీకృష్ణ పాల్గొన్నారు.

పెదగంట్యాడ: పెదగంట్యాడ తహసీల్దార్ కార్యాలయంలో త్రివర్ణ పతాకాన్ని తహసీల్దార్ ఎల్.రామారావు ఆవిష్కరించారు. 76వ వార్డులో పైడిమాంబ సంక్షేమ సంఘం చైర్మన్లు మంత్రి శంకరనారాయణ, ములకపాక అచ్చెంనాయుడు ఆధ్వర్యంలో ఇంటక్ జాతీయ కార్యదర్శి మంత్రి రాజశేఖర్, కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

• నడుపూరు హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు రాచకొండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరించారు. న్యూ పోర్టు పోలీస్ స్టేషన్ సీఐ దాలిబాబు, జబర్దస్త్ సత్తిపండు పాల్గొన్నారు.

• గీత సహ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెల్లుబోయిన నాయుడు ఆధ్వర్యంలో సమతానగర్‌లో జెండా ఆవిష్కరించారు. నెల్లి సాధురావు, దుంగ దేవన్‌నాయుడు, అండిబోయిన నూకరాజు, పితాని భాస్కరరావు పాల్గొన్నారు.

• పెదకోరాడ ఎంపీపీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతి ఆధ్వర్యంలో, నడుపూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బొడ్డు కృష్ణారావు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

• సమతానగర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇద్దరు చిన్నారులకు చక్రాల కుర్చీలు అందించారు. క్లబ్ చైర్మన్ విక్టర్ రాజు, సభ్యులు లక్ష్మణ్‌రావు, సూర్యనారాయణ పాల్గొన్నారు.

• పెదగంట్యాడ జంక్షన్‌లో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు గొందేశి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మార్టుపూడి పరదేశి, పిట్టా రెడ్డి పాల్గొన్నారు.

అగనంపూడి: కణితి గాంధీబొమ్మ కూడలిలో మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. వేడుకల్లో కార్పొరేటర్ బొండా జగన్, వైఎస్సార్‌సీపీ నాయకులు బొడ్డ గోవింద్, ప్రగడ వేణుబాబు, సాగి విజయరామరాజు, చిత్రాడ రమణ, ప్రగడ శ్రీను, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, మార్పు శేషు, బొడ్డా సన్యాసిరావు, బొండా గోవిందరాజు పాల్గొన్నారు.

• వైఎస్సార్‌సీపీ 87వ వార్డు కార్యాలయం, కణితి యాదవ వీధి, ఎక్స్‌సర్వీస్ మెన్ అసోసియేషన్ సారథ్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో వైఎస్సార్‌సీపీ వార్డు ఇన్‌చార్జి కోమటి శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు. వడ్లపూడి ఈశ్వరరావు, జెర్రిపోతుల ఈశ్వరరావు, కాండ్రేగుల అప్పలనాయుడు, కోమటి రమాదేవి, జల్లు బాబ్జి, కరణం పెంటారావు, కోనేటి పారిపల్లి, బొడ్డ సూరిబాబు పాల్గొన్నారు.

• దువ్వాడ పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ వావిలిపల్లి ఎర్రంనాయుడు పతాకావిష్కరణ చేశారు.

• దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్, ఫార్మా, మహిళా ఇంజినీరింగ్ కళాశాలలు, పాఠశాలల్లో వేడుకల్లో ప్రిన్సిపాళ్లు జె.సుధాకర్, బి.అరుంధతి, వై.శ్రీనివాసరావు, రెక్టార్ వి.మధుసూదనరావు, ప్రిన్సిపాల్ మాధురి, వివిధ విభాగాల డీన్లు పాల్గొన్నారు.

• దువ్వాడ వీఎస్ఈజెడ్ ఆవరణలోని సినర్జీస్ కంపెనీలో చీఫ్ ఫైనాన్స్ హెడ్ జయరామ్ పతాకావిష్కరణ చేశారు. డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ బీఎస్ఎన్ రాజు, డీజీఎం ప్రసాద్ పాల్గొన్నారు.

• అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ సుధాకర్ జెండా ఎగరేశారు.

• అగనంపూడి హైస్కూల్‌లో మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్ అట్టా శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు. కార్పొరేటర్ ఇల్లపు వరలక్ష్మి ప్రసాద్, హెచ్‌ఎం కృష్ణారావు, కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

• లంకెలపాలెం నిస్ట్ కళాశాలలో చైర్‌పర్సన్ వీర్రాజమ్మ, ఫౌండర్ బి.ఆనందరావు జెండా ఎగరేశారు.

• కూర్మన్నపాలెం లయన్స్ క్లబ్, అగనంపూడి లయన్స్ క్లబ్, మహాత్మా గాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.

• 85వ వార్డు అగనంపూడి ఏబీఎస్ పాఠశాలలో స్కూల్ వ్యవస్థాపకుడు పీఎం కొండయ్య జెండా ఆవిష్కరించారు.

అందరి కృషితో 24 శాతం వృద్ధిరేటు

అగనంపూడి : దువ్వాడ వీఎస్ఈజెడ్ పరిధిలోని సెజ్‌లు, యూనిట్ల యాజమాన్యాల కృషి, సమష్టి బాధ్యతతో 24 శాతం వృద్ధిరేటుతో ముందుకు దూసుకుపోతోందని జోనల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ముప్పాళ్ల శ్రీనివాసరావు అన్నారు. వీఎస్ఈజెడ్ పరిపాలనా భవనం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. వీఎస్ఈజెడ్ జాయింట్ డీసీ రోష్ని అపరంజి కొరాటి, ఏపీసెజ్ జాయింట్ డీసీ ప్రవీణ్‌కుమార్, వరప్రసాద్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీ విగ్రహావిష్కరణ

అక్కిరెడ్డిపాలెం: అక్కిరెడ్డిపాలెం నాతయ్యపాలేనికి చెందిన వాసవీ క్లబ్ ప్రతినిధులు 68వ వార్డు అక్కిరెడ్డిపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్‌లో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. గురువారం విగ్రహ దాతలు నున్న శ్రీరామ్మూర్తి, వెంకట నాగరత్నం దంపతులు విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాసవీ క్లబ్ అధ్యక్షుడు నున్న గాంధీ గుప్తా, కోశాధికారి ఉద్దగిరి కుమార గుప్తా, ప్రతినిధులు శైలజ, బంగార్రాజు, నాగేశ్వరరావు, సతీష్, రమేష్, స్కూల్ కమిటీ మెంబర్ సంద్రాన నూకరాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



అక్కిరెడ్డిపాలెం హైస్కూల్‌లో గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న వాసవీ క్లబ్ ప్రతినిధులు

డిజైర్ సొసైటీకి రూ.60 వేల సాయం



చెక్కు అందజేస్తున్న కరణంరెడ్డి తదితరులు

గాజువాక: స్థానిక డిజైర్ సొసైటీలో ఆశ్రయం పొందుతున్న పిల్లలకు శ్వాస ఫౌండేషన్ అధినేత త్రివేణి రూ.60 వేల ఆర్థిక సాయం అందజేశారు. డిజైర్ సొసైటీ మేనేజర్ లక్ష్మణ్‌కు బీజేపీ కన్వీనర్ కరణం రెడ్డి నర్సింగరావు గురువారం చెక్కు అందజేశారు. పిల్లలకు మిఠాయిలు, బిస్కెట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. మాతృమూర్తి ట్రస్టు సభ్యులు నీలిమ, వర్మ, స్థానిక నాయకులు బాటా శ్రీను, గూటూరు శంకరరావు, నాగేశ్వరరావు, రజిని పాల్గొన్నారు.

సుప్రీం తీర్పును నిరసిస్తూ నల్లజెండాలతో ఆందోళన

అగనంపూడి : ఎస్సీ వర్గీకరణ విషయంలో సుప్రీం కోర్టు తీర్పు సహేతుకంగా లేదని, తీర్పును వ్యతిరేకిస్తూ దువ్వాడలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో నల్ల జెండాలతో గురువారం ఆందోళన చేశారు. ఈ సందర్భంగా దళిత సంఘం నాయకుడు మాటూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ బీజేపీ, టీడీపీలు ఎస్సీలను వర్గీకరణ పేరుతో విడగొట్టాయని... దీన్ని బలపర్చుతూ సుప్రీం కోర్టు తీర్పివ్వడం సహేతుకంగా లేదన్నారు. రాజకీయ పార్టీలు పబ్బం గడుపుకోవడానికి విభజన చేశాయని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ చేయాలంటే రెండింట మూడొంతుల పార్లమెంట్ ఆమోదం పొందాలన్నారు. ఇదంతా రాజ్యాంగాన్ని మార్చే కుట్రలో భాగమే అని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు గాలి ఆనంద్, నందికొల్ల అప్పారావు, బి.ఎ.స్వామి, పట్నాల రాజు, బలిరెడ్డి నాగేశ్వరరావు, శ్యామ్, మోకా స్వామి, శ్యామ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



అంబేడ్కర్ విగ్రహం వద్ద నల్ల జెండాలతో ఆందోళన చేస్తున్న సభ్యులు

గాజువాక హైస్కూల్ ప్లస్ విద్యార్థులకు ఉచిత సీట్లు

గాజువాక: గాజువాక హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ చదివిన ముగ్గురు విద్యార్థులు గీతం యూనివర్సిటీలోని ఇంజినీరింగ్‌లో ఉచిత సీట్లు సాధించారు. గీతం యూనివర్సిటీ నిర్వహించిన గీతం అడ్మిషన్ టెస్ట్ (గాట్) 2024లో క్రిష్ణవేణి, రఫియా జమల్, వైష్ణవి సీట్లు సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ముగ్గురు విద్యార్థులకు సత్కారం

గాజువాక హైస్కూల్‌లో ఇటీవల పదో తరగతి పూర్తి చేసిన ముగ్గురు విద్యార్థులను జిల్లా కలెక్టర్ హరీంధిర ప్రసాద్ గురువారం అభినందించారు. ఈ ఫలితాల్లో 575కు పైగా మార్కులు సాధించిన ఎం.లోహిత, ఎం.తేజశ్రీ, పి.అంజలిని పాఠశాల విద్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ సత్కరించి అభినందించారు.

వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం

పెదగంట్యాడ : వ్యాయామంతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని 76వ వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, బీజేపీ గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావు అన్నారు. పెదగంట్యాడలోని ఓ జిమ్‌లో జిల్లా స్థాయి పోటీలను గురువారం నిర్వహించారు. ఈ మేరకు విజేతలకు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడల్లో రాణించిన వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు. బాడీబిల్డర్లకు శిక్షణ ఇస్తున్న కోచ్‌లు రాజు, మహేష్‌ను అభినందించారు. కార్యక్రమంలో ములకలపల్లి ఈశ్వరరావు, అప్పలరాజు, శశిధరన్ పిళ్లై, జగదీష్, రాజా సింగ్ పాల్గొన్నారు.



విజేతలకు మెడల్స్ అందజేస్తున్న కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, బీజేపీ నేత నర్సింగరావు

కేంద్ర ప్రభుత్వ తీరు దారుణం

అగనంపూడి: కేంద్ర ప్రభుత్వం ద్వంద్వ వైఖరి విడనాడాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.ఓబులేసు అన్నారు. ఉక్కు పోరాట, పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కూర్మన్నపాలెం దీక్షా శిబిరం వద్ద 1281వ రోజు దీక్షలో ఆయన మాట్లాడారు. ఇటీవల స్టీల్‌ప్లాంట్‌ను సందర్శించిన కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామి కర్మాగారాన్ని ప్రైవేటీకరించబోమని హామీ ఇచ్చారన్నారు. అదే ప్రభుత్వం నూటికి నూరు శాతం ప్రైవేటీకరించి తీరుతామని తాజాగా ప్రకటించడం దారుణమన్నారు. స్టీల్ ఏఐటీయూసీ అధ్యక్షుడు కె.ఎస్.ఎన్.రావు, పోరాట కమిటీ చైర్మన్ డి.ఆదినారాయణ, నాయకులు మంత్రి రాజశేఖర్, వరసాల శ్రీనివాసరావు, జెర్రిపోతుల ముత్యాలు, నీరుకొండ రామచంద్రరావు, విళ్లా రామ్మోహన్‌కుమార్, ఎ.మసేన్‌రావు, జె.రామకృష్ణ, కె.రాజబాబు, జి.ఆనంద్, పడాల రమణ, రాముస్వామి, పరంధామయ్య, కారు రమణ పాల్గొన్నారు.

తిరుమల బాలాజీకి తిరుప్పావడ సేవ

అక్కిరెడ్డిపాలెం: షీలానగర్‌లోని ఎస్టీబీఎల్ ప్రాంగణంలో గల శ్రీ తిరుమల బాలాజీ దివ్యక్షేత్రంలో కొలువైన తిరుమల బాలాజీకి నిత్యం విశేష పూజలు జరుగుతున్నాయి. శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా గురువారం తిరుమలేశుడికి తిరుప్పావడ సేవను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పులిహోరను శ్రీవారికి ఎదురుగా రాశులుగా పోసి, పలు వంటకాలతో, పండ్లు, పూలతో నివేదించారు.